ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వియత్నాం అధ్యక్షుడు టో లామ్ నాయకత్వంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆశాభావం వ్యక్తం చేశారు.
2. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు జైపూర్‌లో జరిగే రెండవ జాయింట్ కమాండర్స్ సదస్సు లో పాల్గొంటారు.
3. రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.
4. ఐపిఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ పై, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-----------------------------

**PM VIATNAM PREZ**

భారత్_వియత్నాం దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వియత్నాం అధ్యక్షుడు తోలాం ల మధ్య చర్చల అనంతరం డిజిటల్ సాంకేతికత, అరుదైన భూ మూలకాలు, వైద్య ఉత్పత్తుల నియంత్రణ, ప్రభుత్వ రంగ ఆడిట్, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, సంస్కృతి, పర్యాటకం మొదలైన రంగాలలో సహకారానికి సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ చర్చల సందర్భంగా ఉభయ నాయకులు ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ, భౌగోళిక విషయాల్లో పరస్పర ప్రయోజన సంబంధమైన అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ...

**PM-VIETNAM**

వియత్నాం అధ్యక్షుడు మాట్లాడుతూ... భారత్ తో తమ దేశానికి 50 ఏళ్ల సంబంధాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం 10 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నదని అన్నారు.

**NSD**

--------------------

**PRESIDENT-VIETNAM PREZ**

వియత్నాం అధ్యక్షుడు టో లామ్ నాయకత్వంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆశాభావం వ్యక్తం చేశారు. నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము .. టో లామ్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన గౌరవార్థం విందు ఇచ్చారు. భారత్-వియత్నాం మధ్య ద్వైపాక్షిక సంబంధాలు శాంతి, శ్రేయస్సుకు దోహదపడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యాటక రంగాల్లో సంబంధాలు విస్తరించాయని, ప్రస్తుత పర్యటనలో అరుదైన ఖనిజాలు, డిజిటల్ , ఫైనాన్షియల్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య వంటి కీలక రంగాల్లో ఒప్పందాలు జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గడిచిన దశాబ్ద కాలంలో ద్వైపాక్షిక వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందిందని, దీనిని మరింత విస్తరించేందుకు భారత్ సుముఖంగా ఉందని తెలిపారు.

**NSD**

--------------------

**RAJNATH-CONFERENCE**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈరోజు జైపూర్‌లో జరిగే రెండవ జాయింట్ కమాండర్స్ సదస్సు లో పాల్గొంటారు. ఆపరేషన్ సిందూర్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా కొత్త రంగాలలో సైనిక సామర్థ్యం అనే ఇతివృత్తంతో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది.

సైబర్, స్పేస్, కాగ్నిటివ్ వార్‌ఫేర్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఎదురయ్యే సవాళ్లను అదిగమించేందుకు ఈ సదస్సు కీలకంగా నిలుస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

--------------------

**JAISHANKAR - SURINAME**

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న  పరమరిబోలో సురినామ్ విదేశాంగ మంత్రి మెల్విన్ బొవాతో సమావేశమయ్యారు. 9వ జాయింట్ కమిషన్ సమావేశంలో భాగంగా ఇరు దేశాల ప్రతినిధులు భారత్-సురినామ్ సంబంధాలపై చర్చలు జరిపారు. అనంతరం జైశంకర్ మాట్లాడుతూ.. ఈ చర్చల్లో ప్రధానంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, అభివృద్ధి సహాయం, సామర్థ్య పెంపుదల, ఆరోగ్యం, సంస్కృతి , ప్రజల మధ్య సంబంధాల  మెరుగుదలపై దృష్టి సారించామని తెలిపారు.

**S/B JAISHANKAR**

**NSD**

--------------------

**SHIVRAJ - FARMERS**

రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. లక్నోలో పండ్ల ఎగుమతిదారులతో మాట్లాడుతూ.... దేశంలో పండ్ల ఉత్పత్తి, నాణ్యత పెంపుదల, ప్రాసెసింగ్ ఎగుమతులను ప్రోత్సహించడమే రెండు రోజుల ఫ్రూట్ హారిజన్ 2026 కార్యక్రమ లక్ష్యం అని పేర్కొన్నారు. పండ్ల రంగానికి దిశానిర్దేశం చేసేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ కార్యక్రమం కృషి చేస్తుందని తెలిపారు.

**NSD**

--------------------

**JAL SHAKTI-MOU**

జల జీవన్ మిషన్ 2.0 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం  న్యూఢిల్లీలో మిజోరం , లద్దాఖ్‌లతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసింది.  కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, సహాయ మంత్రి వి. సోమన్న సమక్షంలో ఈ ప్రక్రియ సాగింది .

ఈ సందర్భంగా సి.ఆర్. పాటిల్ మాట్లాడుతూ ..జల జీవన్ మిషన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో  ప్రతి గ్రామంలో గృహానికి , నాణ్యమైన తాగునీటిని క్రమం తప్పకుండా అందించడం  ఈ ఒప్పంద ప్రధాన ఉద్దేశ్యమని , 2028 నాటికి అన్ని గ్రామీణ గృహాలకు హర్ ఘర్ జల్  అందించే లక్ష్యంలో ఇదొక కీలక అడుగు అని పేర్కొన్నారు. మిజోరం

సాధించిన ప్రగతిని అభినందిస్తూనే, ప్రజల భాగస్వామ్యంలో సంస్కరణలు తేవాలని కోరారు. నీటి సరఫరా వ్యవస్థలలో ఉపాధి హామీ వంటి పథకాలను అనుసంధానిస్తూ జల సంచయ్ జన్ భాగీదారీకి ప్రాధాన్యత ఇవ్వాలని మిజోరం, లద్దా లను కోరారు. కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

**NSD**

--------------------

**MANDAVIYA - ESIC HEALTH INITIATIVE**

కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా, ఈ రోజు న్యూఢిల్లీలోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ మెడికల్ కాలేజ్ లో 40 ఏళ్లు పైబడిన కార్మికుల కోసం దేశవ్యాప్త వార్షిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. నాలుగు నూతన కార్మిక కోడ్ల ద్వారా ప్రవేశపెట్టిన సంస్కరణల ఆధారంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. రసాయనాలు, విషపూరిత పదార్థాలు, భారీ యంత్రాలను నిర్వహించే ప్రమాదకర పనుల్లో నిమగ్నమైన కార్మికులకు వయస్సుతో సంబంధం లేకుండా వైద్య పరీక్షలు తప్పనిసరి చేస్తుంది.

**NSD**

--------------------

**HEALTH MINISTRY - ORGAN DONATION CASE**

హర్యానాలోని చండీమందిర్ కమాండ్ హాస్పిటల్‌లో బ్రెయిన్ డెడ్ అయిన ఒక మహిళా కుటుంబ సభ్యులు అవయవ దానంతో నలుగురి ప్రాణాలను కాపాడారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత సైన్యంలో పనిచేస్తున్న ఒక కల్నల్ భార్య బ్రెయిన్ హెమరేజ్ కారణంగా మే 2న బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. ఆమె భర్త , ఇద్దరు కుమార్తెలు గుండె, మూత్రపిండాలు, కాలేయం, క్లోమగ్రంధిని దానం చేసేందుకు నిర్ణయం తీసుకోవడంతో, 14 ఏళ్ల బాలుడితో సహ నలుగురు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు పునర్జన్మ లభించింది. ఈ అవయవాలను చండీగఢ్ పీజీఐఎంఈఆర్, ఆర్మీ హాస్పిటల్, అపోలో ఆసుపత్రులకు తరలించారు. పౌరులందరూ అవయవ దానానికి ముందుకు రావాలని మంత్రిత్వ శాఖ కోరింది.

**NSD**

---------------------------

**WB-KILLED**

పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లా మధ్యమ్‌గ్రామ్‌లో బిజెపి నేత సువేందు అధికారి సన్నిహితుడు చంద్రనాథ్ రథ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. బైక్‌లపై వచ్చిన ఎనిమిది మంది దుండగులు ఆయన కారుపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. చంద్రనాథ్ గుండె, పొత్తికడుపులోకి బుల్లెట్లు దూసుకుపోవడంతో ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందారు. ఆయన డ్రైవర్ బుద్ధదేవ్ బెరా తీవ్ర గాయాలతో కోల్‌కతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు తృణమూల్ కాంగ్రెస్ కారణమని, మమతా బెనర్జీ , అభిషేక్ బెనర్జీలే దీనికి బాధ్యులని బిజెపి నేతలు, స్థానికులు ఆరోపించారు. సువేందు అధికారితో పాటు పలువురు బిజెపి ఎమ్మెల్యేలు ఆసుపత్రికి చేరుకోగా, అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**NSD**

**----------------------------**

**రేవంత్ – ఖట్టర్**

హైదరాబాద్ మెట్రో రెండో దశకు ఆమోదం తెలపాలనికేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతోకూడిన మెట్రో రెండో దశ సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామనిముఖ్యమంత్రి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెట్రో రెండోదశ, మెట్రో మూడో దశపైకేంద్ర మంత్రితో చర్చించారు.

**DESK**

**-------------------------**

## IMD

ఈరోజు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఉరుములు, మెరుపులు , తీవ్ర గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అదేవిధంగా ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, తూర్పు రాజస్థాన్, జార్ఖండ్, ఒడిశా, పంజాబ్, తెలంగాణ , ఉత్తరాఖండ్‌లో కూడా ఇటువంటి పరిస్థితులే ఉండవచ్చని పేర్కొంది. రాగల 2 నుండి 3 రోజుల పాటు కేరళ, మాహే,

కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

---------------------------

**IPL**

ఐపిఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 236 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 202 పరుగులు మాత్రమే చేసింది.

**NSD**

---------------------------

**SHUKLA** **MP-I**

**07.05.2026**

**PRESIDENT-VIETNAM PREZ**

President Droupadi Murmu received her Vietnamese counterpart To Lam at Rashtrapati Bhavan yesterday evening. She also hosted a banquet in the honour of the visiting dignitary. The President said the elevation of India-Vietnam ties to an Enhanced Comprehensive Strategic Partnership will not only provide momentum to the bilateral cooperation, but also contribute to peace and prosperity in the region.

She said that India and Vietnam share a deep friendship rooted in historical, civilizational, and cultural ties. The President noted that in recent years, India-Vietnam bilateral relations have expanded across high-level exchanges, defence and security cooperation, development partnership, and sectors such as trade, health, science & technology, and tourism. She expressed happiness that during this visit, agreements and announcements had been made in important areas such as rare earth minerals, digital and financial technology, culture, and education. The President was happy to note that India and Vietnam have decided to further strengthen relations through the Joint Statement on Enhanced Comprehensive Strategic Partnership. She noted that over the past decade, the bilateral trade has grown significantly and India is keen to further expand trade in a balanced

and mutually beneficial manner. The President said that within the framework of our Comprehensive Strategic Partnership with ASEAN, the relations with Vietnam are an important part of India's 'Act East' policy and Indo-Pacific Vision. She appreciated Vietnam's participation in the Indo-Pacific Oceans Initiative. The President said that defence and security are important pillars of the India-Viet Nam bilateral relations. She underlined India's commitment to working together with Viet Nam to address shared challenges and promote regional peace and stability.

The two leaders agreed that close cooperation between India and Viet Nam can bring immense benefits to the people of both nations. The President expressed confidence that under the leadership of President To Lam, the India-Viet Nam relations will grow even stronger.

**CB/ANUPAM/SUPARNA/0359**

**SHUKLA** **MP-I**
**07.05.2026**

**RAJNATH-CONFERENCE**

Defence Minister Rajnath Singh and Chief of Defence Staff General Anil Chauhan will grace the second edition of Joint Commanders' Conference in Jaipur today. The two day conference on the theme 'Military Capability in New Domains' assumes significance as it coincides with the first anniversary of Operation Sindoor. The Defence Ministry said that the conference will provide a pivotal forum to evaluate the challenges in emerging domains of cyber, space and cognitive warfare and chart a roadmap for capability development for resilient and future ready force with a decisive edge. The conference will also feature a demonstration of futuristic applications developed in-house and release of new doctrines pertaining to future warfare concepts and operational strategies.

**CB/SAUMYA/AKSHIT/0402**

**SHUKLA** **MP-I**
**07.05.2026**
**HEALTH MINISTRY - ORGAN DONATION CASE**

The Ministry of Health and Family Welfare has highlighted a remarkable

case of multi-organ donation at Command Hospital, Chandimandir, in Haryana, where the family of a brain stem dead woman saved four lives through organ donation. The Health Ministry said that the 41-year-old woman, wife of a serving Indian Army Colonel, was declared brain stem dead on the 2nd of May following a severe brain haemorrhage. In a courageous decision amid personal grief, her husband and two daughters consented to donate her organs, including the heart, kidneys, liver and pancreas, enabling life-saving transplants for four critically ill patients, including a 14-year-old boy.

It added that the swift clearances and efficient logistics ensured timely transportation of organs to leading medical institutions such as PGIMER Chandigarh, Army Hospital (Research and Referral), and Indraprastha Apollo Hospital. It said the case also marks the first-ever heart retrieval at Command Hospital Chandimandir, a significant milestone in strengthening organ donation capabilities at the facility. The Ministry has described the act as an example of compassion and national solidarity. It reiterated its commitment to strengthening the organ donation framework in the country and urged citizens to come forward and support this life-saving cause.

**CB/ROHAN/AKSHIT/0405**

**SHUKLA** **MP-I**
**07.05.2026**
**JAISHANKAR - SURINAME**

External Affairs Minister Dr S Jaishankar held talks with his Surinamese counterpart Melvin Bouva in Paramaribo yesterday. The Indian and Surinamese delegations engaged in a comprehensive review of India-Suriname relations, under the aegis of the 9th Joint Commission Meeting. They covered trade, investment, defence and energy, development assistance and capacity building, health and mobility, culture and people-to-people exchanges. Dr Jaishankar expressed confidence that the outcomes of their deliberations today will further deepen and diversify India-Suriname ties.

In his statement to the press after the Joint Commission Meeting, the External Affairs Minister said the talks also touched on global multilateral issues. He said India has a deep and trusted relationship with Suriname because it rests on the foundation of strong people to people connect. He added that the endeavour is to strengthen that base, particularly through

activities and initiatives to which the ordinary citizens can connect. Dr Jaishankar appreciated that Suriname is today poised to take big steps forward in its developmental journey. He said India is open to offering new Lines of Credit for projects that the Suriname government deems important and appropriate. He said India is willing to respond to needs of Suriname military and police, including in capacity building.

**(S/B JAISHANKAR -- https://x.com/DrSJaishankar/status/2052061123113791992?s=20)**

**CB/SUPARNA/0350**

**SHUKLA** **MP-I**
**07.05.2026**
**WB-KILLED**

In a shocking incident, Chandranath Rath, close aide of BJP leader Shuvendu Adhikari, was shot dead by unidentified assailants in Madhyamgram, North 24 Parganas district of West Bengal. According to reports, miscreants on motorbikes opened indiscriminate fire at his car in Dohariya last night. Chandranath was rushed to a local hospital but was declared dead on arrival. His driver, Buddhadeb Bera, also sustained multiple bullet injuries and has been shifted to a Kolkata hospital in critical condition. Hospital authorities confirmed two bullets pierced through Chandranath's heart and one hit his abdomen, while Buddhadeb suffered injuries to his chest, abdomen, and arm. Sources say eight attackers on four bikes followed the car and ambushed it, allegedly acting on prior information about its route. Chandranath, originally from East Midnapore, had long been a resident of Madhyamgram and was part of the BJP team that worked for Shuvendu Adhikari in Bhabanipur. Buddhadeb was also a member of that team. Soon after the incident, BJP leaders and MLAs, including Shankar Ghosh, Piyush Kanoria, Kaustav Bagchi, and state vice-president Raju Bandopadhyay, rushed to the hospital. Shuvendu Adhikari himself also arrived. A large crowd gathered both inside and outside the hospital.

Meanwhile, starting from common people present at the scene of incident to the BJP leaders blamed Trinamool Congress and accused Mamata Banerjee and Abhishek Banerjee for this gruesome act.

**CB/SANDIPON DASGUPTA/KOLKATA/MAIL/0335**

**SHUKLA** **MP-I**
**07.05.2026**

**MANDAVIYA - ESIC HEALTH INITIATIVE**

Union Minister of Labour and Employment, Dr Mansukh Mandaviya, will launch a nationwide Annual Health Check-Up Initiative for Workers aged 40 years and above at the Employee's State Insurance Corporation (ESIC) Medical College and Hospital in New Delhi today. The rollout is anchored in the transformative reforms introduced through the four New Labour Codes, which consolidate 29 central labour laws under four comprehensive pillars. The workers who engage in hazardous or dangerous operations including those handling chemicals, toxic substances, or heavy machinery, medical check-ups are mandatory irrespective of age. This nationwide initiative marks a significant step towards strengthening occupational health systems, ensuring comprehensive healthcare access for India's workforce, and advancing the vision of Viksit Bharat 2047.

**CB/AKSHIT/0452**

**SHUKLA :: AARTI** **MP-I** **07.05.26**
**SHIVRAJ - FARMERS**

Union Minister for Agriculture & Farmers Welfare Shivraj Singh Chauhan has said that government is committed to resolving all issues faced by farmers and exporters, some through immediate measures and others through scientific research. While interacting with the fruit exporters and other stakeholders in Lucknow, he said that two day Fruit Horizon 2026 programme aims to promote fruit production, quality enhancement, processing, and exports in the country. The programme seeks to bring together farmers, scientists, exporters, and other stakeholders on a common platform to provide a new direction to the fruit sector.

**(S/B - Shivraj Singh Chouhan)**

Union Minister will address the opening session of the Fruit Horizon 2026 today in Central Institute for Subtropical Horticulture, Rahman khera, Lucknow. The session will also be attended by Uttar Pradesh Government Ministers Surya Pratap Shahi and Dinesh Pratap Singh. The agenda of the programme includes discussions on quality improvement, exports, value addition, zero rejection, and the role of FPOs, FPCs, and SHGs in strengthening the fruit sector. The event is expected to open new avenues

for innovation, technology adoption, and market opportunities in horticulture and fruit exports.

**OM AWASTHI/ LUCKNOW/MAIL/0615**

**SKS** **NP-I**
**06.05.2026**
**JAL SHAKTI-MOU**

The Centre today signed Reform Linked MoUs with Mizoram and Ladakh under Jal Jeevan Mission (JJM) 2.0 in New Delhi. The MoUs were signed in the virtual presence of the Union Minister of Jal Shakti CR Patil and Minister of State for Jal Shakti V. Somanna. The Ministry said that the reform-linked MoU mandates a Gram Panchayat-led, service-based and community-centred model of rural water governance aligned with the objectives of Jal Jeevan Mission 2.0. It added that the MoU seeks to ensure that every rural household has access to drinking water supply in adequate quantity and of prescribed quality on a regular basis, through strengthened community participation. Speaking at the event, Mr Patil highlighted that the MoUs mark a pivotal step in achieving Har Ghar Jal for all rural households by 2028. He commended Mizoram's 100 per cent reported physical progress under JJM and urged timely reforms in operation, maintenance, and community participation to ensure and claim Har Ghar Jal certified status. The Minister assured full central support, including expedited fund releases to maintain implementation momentum for the state. Mr Patil also urged both Mizoram and Ladakh to prioritize Jal Sanchay Jan Bhagidari through convergence with schemes like MGNREGA to ensure the long-term viability of the water supply systems.<>

**SHIVANG/ANUPAM/2159 HRS**

**SANJIO** **EP-I**
**06.05.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Kerala, Mahe, South Interior Karnataka, Tamil Nadu Puducherry and Karaikal during the next 2 to 3 days. The Met department

said that thunderstorms accompanied with lightning and gusty winds are likely to prevail at places over Uttar Pradesh, Madhya Pradesh, Bihar, Chhattisgarh, Andhra Pradesh, Madhya Maharashtra, Konkan, Goa, West Bengal and parts of North-east India tomorrow. It said that similar conditions are also expected over Delhi, Chandigarh, Haryana, East Rajasthan, Jharkhand, Odisha, Punjab, Telangana and Uttarakhand tomorrow. According to IMD, hot and humid weather conditions are very likely at isolated places over Konkan and Goa for the next two days.

**<><>SAUMYA/ANUPAM/2011**

**SHUKLA** **MP-II**
**07-05-2026**
**IPL CRICKET**

In IPL Cricket, Sunrisers Hyderabad defeated Punjab Kings by 33 runs at Rajiv Gandhi International Stadium, Hyderabad last night. Chasing a target of 236 runs set by Sunrisers Hyderabad, Punjab Kings could manage to score 202 for seven in stipulated 20 overs. Cooper Connolly of Punjab Kings remained unbeaten with 107 runs off 59 balls. For Sunrisers Hyderabad Pat Cummins and Shivang Kumar took 2 wickets each.

Earlier, Punjab Kings won the toss and opted to bowl. Put into bat Sunrisers Hyderabad scored 235 for four in stipulated 20 overs. Heinrich Klaasen was the top scorer with 69 runs off 43 balls. Ishan Kishan made 55 runs off 32 balls. Pat Cummins was adjudged the Player of the Match.

Today, Lucknow Super Giants will face Royal Challengers Bengaluru at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium, Lucknow. The match will start at 7.30 pm.

**VISHAL/CB/0407**